క్లుప్తంగా

మంత్రులు, ఎమ్మెల్యేలతో విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ: హైకోర్టులో బీసీ రిజర్వేషన్ బిల్లుపై వాదనలు బుధవారం కొనసాగడంతో మంత్రులు, ఎమ్మెల్యేలతో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అక్కడే ఉండిపోయారు. హైకోర్టులో కాస్త ఊరట లభించడంతో పార్టీ శ్రేణులతో ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించినట్లు తెలిసింది. గురువారం మధ్యాహ్నం తుది నిర్ణయం ప్రకటిస్తామని ప్రకటించడంతో కాంగ్రెస్, బీసీ నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఆశావహుల్లో సంతోషం కనిపించింది.

బీజేపీలో చేరిక



పార్టీలో చేరుతున్న మండలనాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బుధవారం పెద్దఎత్తున బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి సమక్షంలో పార్టీలో చేరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన అల్లం నవీన్, లింబాద్రి, ప్రవీణ్, నేవూరి శ్రీనివాస్‌రెడ్డి, చందనం రామకృష్ణ, పెద్దవేణి వెంకట్‌తో పాటు సుమారు వందమంది బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గోపి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంట బాలకిషన్‌గౌడ్, నంది నరేశ్, దాసరి గణేశ్, చందుపట్ల రాజిరెడ్డి, రవీందర్, కృష్ణహరి తదితరులు పాల్గొన్నారు.

రాజన్నకు మొక్కులు



రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ: రాజన్నను బుధవారం 10వేల మంది భక్తులు దర్శించుకున్నారు. భక్తుల ద్వారా రూ.8లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ధర్మగుండంలో పుణ్యస్నానాలు చేసిన భక్తులు శ్రీస్వామి వారికి అభిషేకాలు, అన్నపూజలు, కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల ఏర్పాట్లను ఈవో రమాదేవి, ఏఈవోలు, పర్యవేక్షకులు పరిశీలించారు.

ఎన్నికల్లో మాదిగలను గెలిపించుకోవాలి



మాట్లాడుతున్న రాకేశ్

ఇల్లంతకుంట: స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీలకు రిజర్వ్ అయిన స్థానాల్లో మాదిగ అభ్యర్థులను గెలిపించుకోవాలని మండల మాదిగల ఐక్యవేదిక కన్వీనర్ సావనపల్లి రాకేశ్ అన్నారు. మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బుధవారం నిర్వహించిన చేసిన అలయ్– బలయ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటుహక్కును ప్రతీఒక్కరు వినియోగించుకోవాలన్నార. ఎస్సీ రిజర్వేషన్ గ్రామాల్లో మాదిగ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పసుల వెంకటి, కాసు పాక శంకర్, దమ్మని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



విజేతలతో నిర్వాహకులు

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక హైస్కూల్ మైదానంలో మై భారత్ అండ్ కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ పోటీలు ముగిశాయి. పోటీల్లో భాగంగా వాలీబాల్ 14, కబడ్డీ 8 టీమ్స్ పాల్గొన్నాయి. కబడ్డీ పోటీల్లో బోయినపల్లి జట్టు ప్రథమ, నర్సింగాపూర్ జట్టు రెండో స్థానంలో నిలిచింది. వాలీబాల్ పోటీల్లో కొదురుపాక ప్రథమ, విలాసాగర్ రెండో స్థానం సాధించాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మై భారత్ వలంటరీ గంగిపల్లి స్వామికుమార్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిసకాకుండా క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రాకం రాజేశ్, నాగుల వెంకటేశ్, ఒజ్జెల అఖి, మైలారం రాజు, నజీర్, కొండం శ్రీనివాస్ రెడ్డి, సారంపల్లి రాజు, రాజేంద్రప్రసాద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కలగానే వంతెన నిర్మాణం

- రెండేళ్లుగా అడవిపదిర వాగుపై నిలిచిన బ్రిడ్జి పనులు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందిపడుతున్న వాహనదారులు, ప్రజలు



అడవి పదిరలో మధ్యలోనే నిలిచిన వంతెన నిర్మాణం

వీర్నపల్లి: రెండేళ్ల నుంచి రోడ్డులేక ఆ గ్రామస్తులు ఇబ్బందిపడుతున్నారు. ఆ గ్రామానికి చేరుకోవాలంటే మూడు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిందే. కాలినడకన ప్రధాన రహదారి వరకు నడుస్తూ అవస్థలు పడుతున్నారు. పలుసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే వారే కరువయ్యారు. మండలంలోని అడవిపదిరలో వాగుపై వంతెన నిర్మాణానికి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.2.40కోట్లు మంజూరు చేసింది. రెండేళ్ల క్రితం వంతెన నిర్మాణానికి పనులు ప్రారంభించినప్పటికీ మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో వంతెన నిర్మాణం కలగానే మిగిలిపోతుంది. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు మూసివేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.

పిల్లర్ల వరకే నిర్మాణం

కాంట్రాక్టు బ్రిడ్జి పనులు దక్కించుకొని పిల్లర్ల వరకు నిర్మించి వదిలేశాడు. వంతెన పక్కన ఓ రైతుకు చెందిన వ్యవసాయపొలంలో నుంచి తాత్కాలికంగా మట్టిరోడ్డు వేశారు. చేసిన పనులకు బిల్లులు రాలేదని గుత్తేదారు పనులు నిలిపివేశాడు. పనులు ముందుకుసాగకపోవడంతో రైతు వ్యవసాయపనులు చేసుకునేందుకు ఇబ్బందిపడుతున్నాడు. దీంతో జేసీబీతో మట్టి తవ్వించి దారి మూసివేశాడు. ధర్మారం వాగు పొంగిపొర్లితే రోడ్డంవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎల్లారెడ్డిపేట–మరిమడ్ల ప్రధాన రహదారినుంచి గ్రామానికి వెళ్లేందుకు దారిలేకపోగా ఐదునెలలుగా తిప్పలుపడుతున్నారు. లాల్‌సింగ్ తండా నుంచి అదనంగా మూడు కిలోమీటర్ల దూరంనుంచి తిరిగివెళ్తున్నారు. అత్యవసర సమయాల్లో నరకం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోవడం లేదు



వంతెన నిర్మాణం పూర్తిచేయాలని అధికారులకు పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు.బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి రెండేళ్ల గడిచినా పనులు ముందుకుసాగడం లేదు. బిల్లులు రాలేదని కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు.ఆపద సమయంలో మూడు కిలోమీటర్ల మేర తిరిగి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నాం.

– భాస్కర్, అడవిపదిర

బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలి



అధికారుల నిర్లక్ష్యంతో వంతెన నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ధాన్యం కొనుగోలు సమయంలో లారీలు గ్రామానికి రావడం లేదు. నెలల తరబడి రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారు. ట్రాక్టర్ల ద్వారా ప్రధాన రహదారికి తీసుకొచ్చి లారీల్లో లోడ్ చేస్తున్నం.

– జాలపల్లి మనోజ్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు, అడవిపదిర

'రాజన్న ఆలయాన్ని మూసివేస్తామనడం సరికాదు'



వేములవాడ అర్బన్ : మాట్లాడుతున్న బుర్ర శేఖర్‌గౌడ్



కోనరావుపేట: మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వేములవాడఅర్బన్: ఆలయ విస్తరణ పేరుతో వేములవాడ రాజన్న ఆలయాన్ని మూసివేస్తామనడం పేదల దేవుడు రాజన్నను ప్రజలకు దూరం చేయడమేనని బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మాట్లాడుతూ రాజన్న ఆలయం ఆవరణలో ఉన్న దర్గాను తొలగించాలన్నారు. రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, జింక అనిల్, చంద్రగిరి ప్రశాంత్, శంకర్, పర్శరాములు, శ్రీనివాస్ ఉన్నారు.

కోనరావుపేట: అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేయడం సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాజన్న ఆలయ అభివృద్ధికి పార్టీ ఎప్పుడు సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొట్టే రామచంద్రం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేశ్ గౌడ్, నాయకులు ఎడ్ల సుధాకర్, చింతల పరుశురాం, పురుషోత్తం రావు, మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్, బొంగు రవి, జెట్టి విజయ్, కరెడ్ల వికాస్ , తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: బీజేపీ మండల అధ్యక్షుడు కర్ణవత్తుల వేణు ఆధ్వర్యంలో మండలకేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజన్న ఆలయంలో దర్శనాలను నిలిపివేసి హిందువుల మనోభావాలను దెబ్బతీయడం సరికాదన్నారు. అభివృద్ధికి బీజేపీ అడ్డుకాదని, కానీ రాజన్న ఆలయాన్ని మూసివేసి అభివృద్ధి చేయడం అనేది సబబు కాదన్నారు. సమావేశంలో నాయకులు మల్యాల శ్రీనివాస్, అల్లూరి అశోక్ రెడ్డి, ఈర్లం శ్రీనివాస్, గసికంటి వెంకటి, మొగుళ్ళ శ్రీహరి, మోహన్, అక్కెనపల్లి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బ్యాడ్మింటన్ పోటీలు

సిరిసిల్ల అర్బన్: మండల ప్రభుత్వ, ప్రైవేట్ కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు అండర్ 14, బాల బాలికలు, అండర్ 17 బాల బాలికలకు సెస్, షెటిల్ బ్యాడ్మింటన్ పోటీలు గురువారం రాజీవ్‌నగర్‌లోని మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దూస రఘుపతి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్‌తో ఉదయం 9గంటలకు హాజరుకావాలన్నారు.

రికార్డులు పరిశీలన

వేములవాడఅర్బన్: వేములవాడ ఏరియా ఆస్పత్రిలో (ఆర్‌బీఎస్‌కే) రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి సంపత్ కుమార్ రికార్డులను పరిశీలించారు.

వరికోతలు ప్రారంభం



అనంతారంలో హార్వెస్టర్‌తో వరి కోయిస్తున్న రైతు

ఇల్లంతకుంట: మండలంలో వరికోతలు ప్రారంభమయ్యాయి. పెద్ద లింగాపురం, అనంతారం, జంగారెడ్డిపల్లి, కందికట్కూర్, తదితర గ్రామాల్లో హార్వెస్టర్లతో రైతులు తమపంట పొలాలను కోయిస్తున్నారు. మండలంలో ఖరీఫ్‌లో 25 వేల ఎకరాల్లో వరిసాగు చేశారని వ్యవసాయాధికారి ఎం సురేశ్ రెడ్డి తెలిపారు. ధాన్యాన్ని కొందరు దళారులకు విక్రయిస్తుండగా మరికొందరు కొనుగోలు కేంద్రాల్లో ఆరబోస్తున్నారు.

'మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు'



మాట్లాడుతున్న కొమ్మెట రాజు

ముస్తాబాద్: మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు అన్నారు. మండలకేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహచర మంత్రి లక్ష్మణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పదవుల కన్న మాదిగలకు ఆత్మగౌరవమే ముఖ్యమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుంచు మల్లయ్య, నల్ల బిక్షపతి, నల్ల రాజయ్య, కొల్లూరి నర్సయ్య, బట్టు శంకర్, బడుగు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఒర్రెపై వంతెన నిర్మించండి



తాళ్లపల్లిలో వంపు ఒర్రెపై దిగబడిన లారీ

ఇల్లంతకుంట: మండలంలోని తాళ్లపల్లి– బెజ్జంకి మండలం గూడెం, గ్రామాల మధ్య వంపు ఒర్రెపైన బుధవారం లారీ దిగబడింది. మధ్యాహ్నం బేగంపేట వైపు వెళ్తున్న సిమెంటు లారీ ఒర్రె వద్ద మట్టిలో దిగబడింది. ఈ ఒర్రెపై వర్షాకాలంలో మూడుసార్లు మట్టిపోయించారు. జేసీబీ సాయంతో లారీని బయటకు తీశారు. ఒర్రెపై మరమ్మతు చేయాలని, వంతెన నిర్మించాలని ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల ప్రజలు కోరుతున్నారు.

బాకీ హామీలు అమలు చేయాలి

- బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



వీరునితండాలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్న బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

రుద్రంగి: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, బాకీపడ్డ హామీలు వెంటనే అమలు చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కోరారు. రుద్రంగి మండలం వీరునితండాలో బుధవారం కాంగ్రెస్ బాకీకార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. గత రెండేళ్లలో వివిధ పథకాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్‌రెడ్డి ప్రజలకు బాకీపడ్డ డబ్బుల వివరాలను తెలియజేస్తూ కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ చేపట్టారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దెగావత్ తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పీసరి చిన్నభూమయ్య, మానాల, గిరిజన తండాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

1629 రోజులుగా అన్నదానం

వేములవాడ: మై వేములవాడ ట్రస్టు ఆధ్వర్యంలో గత 1629 రోజులుగా అన్నదానం కొనసాగుతోంది. బుధవారం దాదాపు 150 మందికి అన్నదానం నిర్వహించినట్లు ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో మధు మహేశ్, వేణు, రఫీక్, నటరాజ్, రాహుల్, పిన్నింటి హన్మండ్లు, సత్యనారాయణ, గంగమ్మ, ప్రదీప్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని అక్కపల్లిలో పలువురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదన్నారు. ఇక్కడ నాయకులు మందాటి దేవేందర్ యాదవ్, జంగ భూమిరెడ్డి, జనార్దన్ రెడ్డి, రాజు, ముక్క ఎల్లయ్య, పిట్టల మోహన్, తదితరులున్నారు.

పాఠశాలకు క్రీడాసామగ్రి అందజేత

చందుర్తి: మండలంలోని బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సిద్దిపేట జిల్లా ములుగు మండలం శ్రేయోభిలాషి ట్రస్టు చైర్మన్ విష్ణు జగతి, కోశాధికారి గంప ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం క్రీడాసామాగ్రి అందజేశారు. బండపల్లికి చెందిన వ్యాపారి, ట్రస్ట్ కోశాధికారి గంప ఆంజనేయులు క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ చదువుల్లో రాణించిన విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. గ్రామస్తులు ఏనుగు లచ్చిరెడ్డి, మద్దిరాల సత్యనారాయణ, అంబాల శ్రీకాంత్, అంబాల దాసు, గంప శ్రీనివాస్, గంప నరేశ్, లింగంపల్లి బాబు, బుర్ర శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా



వంతెనపై బోల్తాపడిన ఆటో

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి–సిరిసిల్ల మానేరు వంతెనపై బుధవారం ఆటో బోల్తాపడింది. తంగళ్లపల్లి నుంచి సిరిసిల్ల వైపు వెళ్తున్న ప్యాసింజర్ ఆటో వంతెనపైకి రాగానే అదుపుతప్పడంతో పల్టీకొట్టగా ఎలాంటి ప్రమాదం జరగలేదు. కానిస్టేబుల్ రామ్మోహన్ చేరుకుని ఆటోను వంతెన పైనుంచి పక్కకు తీయించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాద సమయంలో ఆటోలో ప్రయాణికులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిపై పెద్ద గుంత ఏర్పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతను పూడ్చివేయాలని గ్రామస్తులు, వాహనదారులు అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు. ఇటీవల వర్షాలకు గుంతలో నీరు నిలవడంతో కనిపించక పలువురు ప్రమాదాల బారినపడ్డారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: కిరణ్
ఆర్‌అండ్‌బీ ఏఈఈ, ఎల్లారెడ్డిపేట, సెల్ : 9440818864

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ముస్తాబాద్ : చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అధికారులు



బోయినపల్లి: గర్భిణులకు సీమంతం

ముస్తాబాద్: పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని సీడీపీవో ఉమారాణి అన్నారు. మండలకేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం ఉత్సవాలను బుధవారం నిర్వహించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. సీడీపీవో మాట్లాడుతూ పాలు, గుడ్లు, ఆకుకూరలు, మాంసం తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలు తరచూ తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. సూపర్‌వైజర్లు అంజలి, అరవింద, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: బోయినపల్లి అంగన్‌వాడీ సెంటర్ –2లో బుధవారం పోషణమాసం ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతం , చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య పోషణ అభియాన్ లక్ష్యాలతో పాటు బాలింతలు, చిన్నారుల పోషకాహారంపై ప్రాముఖ్యతను వివరించారు. సూపర్‌వైజర్లు నిర్మల, ఆరోగ్య పర్యవేక్షకులు, అంగన్‌వాడీ టీచర్లు భవాని, రాజమణి, రాజ్యలక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్, నారాయణపూర్, ఎల్లారెడ్డిపేటలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ మాసం వారోత్సవాల సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కళావతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



కిక్కిరిసిన వేములవాడ బస్టాండ్

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ బస్టాండ్ బుధవారం ప్రయాణికుల రద్దీతో కిక్కిరిసింది. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు, ఇతర ప్రయాణికులతో బస్టాండ్ నిండిపోయింది. గంటల తరబడి వేచి ఉన్నా బస్సులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు.

క్రమం తప్పకుండా కళాశాలకు పంపాలి



పొత్తూరులో విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ దేవరాజు

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థుల ఇంటిబాట పట్టారు. కళాశాలలో చదివే విద్యార్థులు కొంతమంది గైర్హాజరు కావడంతో ప్రిన్సిపాల్ దేవరాజు సిబ్బందితో ఇల్లంతకుంట, కందికట్కూర్, పొత్తూరు, పెద్దలింగాపూర్, వల్లంపట్ల, గాలిపెల్లి, తదితర గ్రామాల్లో విద్యార్థుల ఇళ్లకు వెళ్లారు. విద్యార్థులను కళాశాలకు క్రమం తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులను కోరారు. కళాశాల అధ్యాపక సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కల్వర్టును ఢీకొట్టిన కారు

- ఇద్దరికి తీవ్రగాయాలు



గాయపడిన సతీశ్



ప్రమాదానికి గురైన కారు

ముస్తాబాద్: మండల కేంద్రం శివారులో బుధవారం రాత్రి జరి గిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ముస్తాబాద్ వేంకటేశ్వరస్వామి గుట్ట మార్గంలో కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారులో ఉన్న ముస్తాబాద్‌కు చెందిన డి.మనోజ్‌కుమార్, ఎ.సతీశ్ తీవ్రంగా, మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌లో క్షతగాత్రులను సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో సంఘటనలో గూడెం శివారులో వాహనం అదుపుతప్పి ముస్తాబాద్‌కు చెందిన జిలాని గాయపడగా, ఆసుపత్రికి తరలించారు.

కొండూరి పరామర్శ

ముస్తాబాద్: గంభీరావుపేటకు చెందిన వీరబోయిన రమేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆయనను కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు బుధవారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు నర్సంగరావు, రమేశ్, దేవేందర్, నందం, తిరుపతి,రాజేశ్వర్‌రావు తదితరులున్నారు.